# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


## బస్‌లో పుట్టిన పాప.. జీవితకాలం బస్‌పాస్

హైదరాబాద్, ఏప్రిల్ 21 :అమృత్ తెలంగాణ: ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి జీవిత కాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేలా బస్‌పాస్ అందిస్తున్నట్టు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోమవారం ప్రకటించారు. బస్‌లో కాన్పు చేసిన ఆశాకార్యకర్త మల్లి కాంతమ్మకు డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లోనూ ఏడాదిపాటు ఉచితంగా ప్రయాణించే బస్‌పాస్ జారీ చేస్తున్నట్టు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గర్భిణి సువర్ణ నాగర్‌కర్నూల్‌లో వైద్య పరీక్షలు ముగించుకుని హైదరాబాద్-కొల్లాపూర్ ఎక్స్‌ప్రెస్ బస్సులో 15న సొంతూరికి పయనమైంది. పెద్ద కొత్తపల్లి మండలం అదిరాల గ్రామ సమీపంలో బస్సులోనే ఆమెకు పురిటినొప్పులు రాగా, ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మ ఆమెకు పురుడుపోయగా, ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. కండక్టర్ రాజ్‌కుమార్, బస్‌డ్రైవర్ వేణుగోపాల్, ఆశా కార్యకర్త మల్లి కాంతమ్మను సజ్జనార్ సన్మానించారు. వనపర్తి జిల్లా చిమనగుంటపల్లికి చెందిన సువర్ణ గ్రూప్-1 ఫలితాల్లో 179వ ర్యాంకు సాధించారు.

## కోట్లాది మందికి పోప్ మార్గదర్శకులు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 21.అమృత్ తెలంగాణ: విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం జీవితాన్ని ధారపోసిన పోప్ ఫ్రాన్సిస్ ఈ లోకాన్ని విడిచివెళ్లడం విచారకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తన సేవల ద్వారా కోట్లాది మందికి ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని అభివర్ణించారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం సమస్త మానవాళికి తీరని లోటని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎక్స్ వేదికగా ప్రార్థించారు. ప్రపంచానికి మానవత్వాన్ని పంచిన పోప్ మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఆయన మృతి క్యాథలిక్స్ సమాజానికి తీరనిలోటని అభివర్ణించారు. సామాజిక న్యాయం, పేదల పట్ల ప్రేమ, శరణార్థుల, మహిళల హక్కుల కోసం విశేష కృషి చేసిన పోప్ ఫ్రాన్సిస్ మరణం ఎంతగానో బాధించిందని తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ పేర్కొన్నారు.


సంపుటి: 01 సంచిక : 196. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.22.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల కొరత.. పరేషాన్‌లో పరిశోధన!

హైదరాబాద్, ఏప్రిల్ 21 :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల కొరత పరిశోధన విద్యపై ప్రభావం చూపుతున్నది. తగినంత మంది ప్రొఫెసర్లు లేక పరిశోధనలకు గైడెన్స్ కరువైంది. ఫలితంగా అసలు పరిశోధనలే మూలనపడ్డాయి. ఇప్పుడు ఇదే సాకుతో ఉస్మానియా, జేఎన్‌టీయూ వంటి కొన్ని యూనివర్సిటీలు ప్రైవేటు పరిశోధనలపై మొగ్గు చూపుతున్నాయి. పరిశోధనల కోసం ప్రైవేటు కాలేజీలలో ఐఐటీ, ఎన్ఐటీలలో పీహెచ్‌డీలు పూర్తిచేసి, ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారితో గైడెన్స్ పొందాలని చూస్తున్నాయి. ఈ మేరకు సర్కారీ వర్సిటీల పరిశోధన బాధ్యతలు ప్రైవేటు కాలేజీ ప్రొఫెసర్ల చేతుల్లో పెట్టబోతున్నారు. ఈ మేరకు ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రొఫెసర్లతో జేఎన్‌టీయూ అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. దీంతో భవిష్యత్తులో ప్రమాదం నెలకొనే అవకాశం ఉన్నదని సీనియర్ ప్రొఫెసర్లు హెచ్చరిస్తున్నారు. జేఎన్‌టీయూ సహా కొన్ని వర్సిటీలు తమ విద్యార్థుల పరిశోధన బాధ్యతలను ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల ప్రొఫెసర్ల చేతుల్లో పెట్టాలని భావిస్తున్నాయి. ఇప్పటికే ప్రైవేటు అఫిలియేషన్ కాలేజీలు, ప్రైవేటు వర్సిటీలతో ప్రభుత్వ యూనివర్సిటీలు విలవిల్లాడుతున్నాయి. ఇలాంటి స్థితిలో యూనివర్సిటీల్లో జరగాల్సిన పరిశోధనలు కూడా ప్రైవేటుబాట పడితే ఎలా అన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో జేఎన్‌టీయూ ఒక అడుగు ముందుకేసి కొత్త పంథాను అవలంబిస్తున్నది. ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీల ప్రొఫెసర్లతో సంప్రదింపులకు ఇప్పటికే శ్రీకారం చుట్టింది.

ప్రైవేటు కాలేజీ ప్రొఫెసర్ల ఎంగేజ్

ప్రొఫెసర్ పోస్టులు ఇప్పట్లో భర్తీకావని భావించిన జేఎన్‌టీయూ.. పరిశోధన విద్యపై ముందుకే సాగాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఆ వర్సిటీలో పరిశోధన విద్యార్థులకు అనుగుణంగా, గైడెన్స్ ఇచ్చే సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు తగ్గిపోయారు. దీనికోసం ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీలపై ఆధారపడుతున్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, సెంట్రల్ యూనివర్సిటీలలో పీహెచ్‌డీలు పూర్తిచేసి, ప్రస్తుతం ప్రైవేటు అఫిలియేషన్ ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారి సహాయం పొందబోతున్నారు.




వారిచ్చే అంగీకారం ప్రకారం జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ సీట్లను పెంచుకోవాలని ఆ యూనివర్సిటీ యాజమాన్యం భావించిందని ఆ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏర్పడే ఖాళీల ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి విడుదలయ్యే పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో కనీసం 150 సీట్లకు తగ్గకుండా నోటిఫికేషన్ విడుదల చేయాలన్న ఆలోచనలో తామున్నామని డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

2,060కి పైగా పోస్టులు ఖాళీ

రాష్ట్రంలో 12 వర్సిటీలలో 2,060కి పైగా ప్రొఫెసర్లతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని వర్సిటీలలో అసలు ప్రొఫెసర్లే లేకపోవడం గమనార్హం. వర్సిటీలలో ప్రొఫెసర్ల కొరత చాలా తీవ్రంగా ఉన్నదని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. కొన్ని వర్సిటీలు పరిశోధన విద్యార్థుల కోసం ప్రైవేటు కాలేజీల ప్రొఫెసర్లను ఆశ్రయిస్తున్నాయని, సొంత వర్సిటీలలో మానవ వనరులను పెంచుకోవడమే ఉత్తమమని పేర్కొన్నారు. ప్రైవేటు కాలేజీలపై ఆధారపడితే మున్ముందు చెడు ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

# భూ భారతితో సమస్యల పరిష్కారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్, ఏప్రిల్ 21:అమృత్ తెలంగాణ: భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సు కు మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీవో ఉపేందర్, ఇన్‌చార్జి తాహసీల్దార్ సునీల్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నాయకులు సుధీర్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

మేడ్చల్ జిల్లాలో సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడికి మేడ్చల్ జిల్లా ట్రెసా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, రామక్రిష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ.. భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

స్లాట్ బుకింగ్‌ను రద్దు చేయాలి


రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వం తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మేడ్చల్ దస్తావేజు లేఖరులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సోమవారం మేడ్చల్‌కు వచ్చిన మంత్రికి వినతిపత్రం ఇచ్చిన దస్తావేజు లేఖరులు మాట్లాడుతూ..స్లాట్ బుకింగ్ కారణంగా తాము రోడ్డున పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. తమ సమస్యను సీఎంకు వివరించాలని మంత్రిని కోరారు.

# నీటి ఎద్దడి రానివ్వొద్దు : మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్ పేట్,ఏప్రిల్ 21:అమృత్ తెలంగాణ: వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పీ సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మీర్‌పేట్ మున్సిపల్ అధికారులతో సోమవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. గుంతలమయంగా మారిన ప్రధాన, కాలనీల రోడ్లకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. మున్సిపాటిలీ పరిధిలోని మూడు చెరువుల చుట్టూ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల్లో గుర్రపు డెక్క పేరుకుపోయిందని.. గత బీఆర్ఎస్ హయాంలో చెరువులలో గుర్రపు డెక్కను ఎప్పటికప్పుడు తొలగించేవారమని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ చెరువుల పూడికతీతను పట్టించుకోకపోవడం వల్లనే అవి అధ్వానంగా తయారవుతున్నాయని సబితారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చందన చెరువు వద్ద అవసరమైన చోట నూతన టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బాలాపూర్ చౌరస్తా వద్ద ఉన్న లేబర్ అడ్డాను, స్ట్రీట్ వెండర్స్ షెడ్ వద్దకు తరలించాలని ఆదేశించారు. రైతు బజార్ పక్కన ఉన్న స్ట్రీట్ వెండర్ షెడ్‌ను ఆక్షన్ ద్వారా లబ్ధిదారులకు



కేటాయించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించేవారిపై చర్యలు తప్పన్నారు. సమీక్ష సమావేశంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కేసీఆర్‌కు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వారధిగా ఉంటా: ఎమ్మెల్సీ కవిత

అమృత్ తెలంగాణ: తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది



మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు.తెచ్చిన రుణాన్ని ఏంచేశారని అడిగితే చెప్పబోమని అంటున్నారని పేర్కొన్నారు.

# ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేందర్ మోది చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఢిల్లీలో అవార్డు అందుకున్న అదిలాబాద్ జిల్లా పాలన అధికారి

# బీటెక్ సీట్లలో కోతలు.. ఫీజు మిగులు

హైదరాబాద్, ఏప్రిల్ 21 :అమృత్ తెలంగాణ: ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని తగ్గించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఎత్తుగడ వేసినట్టు తెలుస్తున్నది. దీనిపై ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో బీటెక్ కన్వీనర్ కోటా సీట్ల పెంపునకు సర్కారు అదిలోనే బ్రేకులు వేసినట్టు సమాచారం. బీటెక్‌లో ప్రస్తుతం 87,184 సీట్లు కన్వీనర్ కోటాలో ఉన్నాయి. కొత్తగా రెండు ఇంజినీరింగ్ కాలేజీలు మంజూరయ్యాయి. శాతవాహన, పాలమూరు యూనివర్సిటీల్లో కొత్తగా ఇంజినీరింగ్ కాలేజీలను ప్రారంభించనున్నారు. వీటిల్లో మూడు, నాలుగు బ్రాంచీలనే ప్రారంభించనున్నారు. ఒక్కో బ్రాంచీలో 60 సీట్లు మాత్రమే ఉండటంతో సీట్ల సంఖ్య పెద్దగా పెరిగే అవకాశాల్లేవు. ఇక కొత్తగూడెంలోని మైనింగ్ కాలేజీని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసినా దీంట్లో కొత్త కోర్సులేవి లేవు.

భారాన్ని తగ్గించుకునేందుకేనా?

రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇప్పటికే సర్కారు పాలిట గుదిబండగా మారాయి. దాదాపు 8వేల కోట్ల బకాయిలున్నట్టు కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ




రెండేండ్ల కాలంలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఇక కొత్తగా సీట్ల పెంపునకు అనుమతిస్తే ఆయా సీట్లకు సర్కారు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. 10వేల లోపు ర్యాంకు పొందిన అందరు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలకు ర్యాంక్‌తో సంబంధం లేకుండా కాలేజీల్లో ఫీజు ఎంతుంటే అంత మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంది. ఇక బీసీ విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ. 35వేలు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్‌గా ఇవ్వాలి. ఈ పరిస్థితుల్లో కొత్త సీట్లు ఇచ్చుకుంటూ పోతే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారంగా మారుతుందన్న భయం సర్కారును పట్టిపీడిస్తున్నది. దీంతో సీట్ల పెంపునకు సర్కారు ఆసక్తి చూపడం లేదని సమాచారం.

కనీసం పాత సీట్లనైనా ఇవ్వండి..

2024 -25 విద్యాసంవత్సరంలో కొన్ని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు కోర్సుల కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం అనుమతించలేదు. ఈ అంశం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. కోర్టు మాప్ అప్ కౌన్సెలింగ్ నిర్వహించాలని తీర్పునిచ్చినా ప్రభుత్వం మొండికేసింది. ఫలితంగా 6 వేల సీట్లకు కోతపడింది. కోర్టు తీర్పు ఆసరాగా చేసుకున్న కొన్ని కాలేజీలు సొంతంగా సీట్లు నింపుకున్నాయి. ఈ 6వేల సీట్లల్లో కేవలం 400 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఆ 6వేల సీట్లను ఈ సారైనా ఇవ్వాలంటూ కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

# టీచర్లకు సెలవుల్లేవ్.. ఎవరూ హెడ్‌క్వార్టర్ విడిచి వెళ్లొద్దని ఆదేశాలు జారీ

హైదరాబాద్, ఏప్రిల్ 21:అమృత్ తెలంగాణ: మీరు ప్రభుత్వ ఉపాధ్యాయులా? 50 రోజుల వేసవి సెలవుల్లో ఫ్యామిలీస్‌తో ఎంచక్కా టూర్‌కో.. హాలిడే ట్రిప్‌కో వెళ్దామని ప్లాన్ చేసుకున్నారా? అయితే మీ ప్రణాళికలను వెంటనే రద్దు చేసుకోండి. ప్లాన్‌లో ఉంటే ఆపేసుకోండి. ఎందుకంటే ఈ వేసవి సెలవుల్లో ప్రభుత్వం మీకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ మేనెలలో ప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి సోమవారమే ఆదేశాలను జారీచేశారు. ఈ మేరకు శిక్షణ దృష్ట్యా ఉపాధ్యాయులు ఎవరూ అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్ విడిచి వెళ్లవద్దని, సెలవులు మంజూరు చేయబోమని వివిధ జిల్లాల డీఈవోలు మండలాలకు ఆదేశాలను జారీచేశారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. న్యాస్, అసర్ సర్వేల్లో, పీజీఐ ఇండెక్స్ సహా ఏది తీసుకున్నా ప్రాథమిక, ఉన్నత అన్న తేడాల్లేకుండా విద్యార్థులు వెనుకంజలో ఉన్నారు. కొందరు విద్యార్థులు కనీసం చదవలేని, రాయలేని



స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే తొలుత ఉపాధ్యాయులను చక్కదిద్దాల్సి ఉన్నది. బోధనను మెరుగుపరచాల్సి ఉన్నది. ఇప్పటికే వివిధ రాష్ట్రాలు ఇదే బాటలో పయనిస్తున్నాయి. ఢిల్లీలో సరికొత్త బోధనా మెళకువలను అనుసరిస్తున్నారు. కేరళలో డిజిటల్ విద్యపై టీచర్లకు శిక్షణనిచ్చారు. మహారాష్ట్రలో పాఠశాల స్థాయిలో ప్రమాణాలను అంచనాలు వేస్తున్నారు. ఇదే రీతిలో రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్లకు కూడా వివిధ సబ్జెక్టుల్లో బోధనా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు.

కలెక్టర్ల కమిటీకి ఆర్పీల ఎంపిక బాధ్యత

ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చేందుకు తొలుత ఆర్పీ (రిసోర్స్‌పర్సన్)లను ఎంపికచేస్తారు. ఈనెల 30లోగా మండలం, జిల్లా పరిధిలో రిసోర్స్‌పర్సన్ల ఎంపికను పూర్తిచేస్తారు. ఈ ఎంపిక బాధ్యతలను జిల్లా కలెక్టర్, డీఈవో, డైట్, బీఈడీ, యూనివర్సిటీ అధ్యాపకులతో కూడిన కమిటీకి అప్పగించారు. డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఆర్పీలను ఎంపికచేస్తారు. ప్రతి మండలం నుంచి ప్రతి సబ్జెక్టులో ఇద్దరు సెకండరీ గ్రేడ్ టీచర్లను రిసోర్స్‌పర్సన్స్‌గా ఎంపికచేస్తారు. జిల్లా పరిధిలో సబ్జెక్టుకు 2-4 వరకు స్కూల్ అసిస్టెంట్లను రిసోర్స్ పర్సన్లుగా అవకాశం కల్పిస్తారు. ఈ ఎంపిక తర్వాత మే నెలలో రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి...

## గ్రామాలను సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలి

## మారకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఈ రోజు జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ మొట్ట నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ...

ప్రతీ గ్రామాన్ని పోలీసు అధికారులు, గ్రామ పోలీసు అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని అన్నారు.ఏ.ఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను గ్రామాలను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. యువత మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను. రైటర్స్ , CCTNS , రిసెప్షన్, CDOs కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదంను SHO స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తంలో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని




అన్నారు. సోషల్ మీడియాలో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామాలలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాలు, వేధింపులపై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ఆన్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలియజేసారు. ప్రజలకు cyber crime fraud ల మీద అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా చూడాలని తెలియ జేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ చేయాలి. బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ నియంత్రణ కోసం తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలి.

ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇందులో భాగంగానే ఇటీవల ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది. వాటిని సమర్థవంతంగా వినియోగించాలి. రాత్రి వేళల్లో హెూటళ్లలో , డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళ వారం రోజు రాత్రి డాబా లాపై ఆకస్మిక తనిఖీ నిర్వహించటం జరిగింది. చేపట్టిన ప్రతి ప్రోగ్రాం అనగా పోలీస్ అక్క, నారి శక్తి, ప్రజావాణి కార్యక్రమాలను పోలీస్ స్టేషన్ పరిధిలో సీనియర్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేసారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ లు అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ఐ రామ్ నిరంజన్ రావ్, రమేష్,, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు, ప్రొబేషనరీ ఎస్ఐ లు, డీసీఆర్బి , ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో గ్యాస్ట్రాలజీ ఓపి సేవలను ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి :సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తి అయిన తర్వాత వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటే ఏ ఒక్క పేషెంట్ చికిత్స కోసం హైదరాబాద్ నాగపూర్ మిగతా ప్రాంతాల్లో పోనవసరం ఉండదన్నారు.యశోద అపోలో అయినటువంటి గొప్ప పరికరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెనుకబడిన అదిలాబాద్ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మాణం చేయడం వల్ల, చిన్న విషయానికి అనారోగ్యానికి గురై లక్ష రూపాయలు హైదరాబాద్ వెళ్లి చికిత్సలు చేసుకోవాల్సిన స్తోమత లేదన్నారు. కార్డియాలజిస్ట్, తో పాటు మిగతా ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. యవత మాల్ ,నాగపూర్, హైదరాబాద్ లో



రిబ్బన్ కట్ చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

లేనటువంటి సదుపాయాలు ఆదిలాబాద్ లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఆదిలాబాద్ ఆసుపత్రి నుంచి ఏ ఒక్కరోకి కూడా హైదరాబాద్కు ఇతర ప్రాంతాలు రిఫర్ చేయవద్దని ఉద్దేశంతోనే వైద్య సేవలు అందించాలన్నారు. 92 శాతం ఆస్పత్రిలో డాక్టర్ కొరతాలేదన్నారు, మిగతా సమస్యలను ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. త్వరలో జరగబోయే రివ్యూ సమావేశంలో ఎంపీతో కలిసి ఆ సమావేశంలో పాల్గొని సమస్యలను వివరిస్తామన్నారు.

# బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న నిర్మల్ జిల్లా పాలన అధికారి



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం దేవస్థాన విశేషాలు కలెక్టర్‌కు వివరించారు. ఆలయ పరిసరాల్లో స్వచ్ఛత, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తుల సౌకర్యాల కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర తో పాటు దేవస్థాన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి



మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) – 2025 చట్టాన్ని తీసుకువచ్చిందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ఆదివారం బాసర రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ వద్ద అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు ఈ అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎం పి డి ఓ అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూసమస్యలకు శాశ్వత పరిష్కారమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో ధరణి వ్యవస్థతో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు భూభారతి చట్టం వాటికి సరైన పరిష్కారం అందించనుందని వివరించారు. ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రైతులు తమ హక్కులను చట్టబద్ధంగా నమోదు చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ఓఆర్ అప్డేషన్, సక్సెషన్, మ్యుటేషన్ వంటి సేవలు భూభారతిలో సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కొత్త చట్టంతో 90 శాతం భూసమస్యలు తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, కేవలం 10 శాతం మాత్రమే ఆర్డీవో, కలెక్టర్ స్థాయికి వెళ్తాయని చెప్పారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. భూభారతి మార్గదర్శకాలను పవర్‌పాయింట్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాథోడ్ సుదర్శన్, తహసీల్దార్ శ్రీకాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు.

ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అనుమతి లేకుండా డీజే లు నిర్వహించరాదు – అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

**రాత్రి పది గంటల తర్వాత డీజే, మ్యూజిక్ శబ్దాలకు అనుమతి లేదు.**

**డీజే ఓనర్స్ తో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో సమావేశం.**

**నిబంధనలు ఉల్లంఘించిన డీజే లు సీజ్, వారిపై చర్యలు తప్పవు.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం పట్టణంలో జిల్లాలో రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి డీజే శబ్దాలకు కానీ మ్యూజిక్ శబ్దాలకు గాని అనుమతులు లేవని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో డీజే ఓనర్స్ తో సమావేశం నిర్వహించిన ఆదిలాబాద్ డిఎస్పి మాట్లాడుతూ, ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో డీజే ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం రెండు బాక్సులకు మించి శబ్దాలను వచ్చే విధంగా డీజే ఏర్పాటు ఉండకూడదని అందులో ఎలాంటి





ఊఫర్స్ లను ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యానికి ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉండరాదని సూచించారు. చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోబడుతూ, డీజే సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. శబ్ద కాలుష్యం వల్ల ప్రజలకు గుండె సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బందికి సహకరిస్తూ డీజేలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ మరియు ఎస్ఐలు అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టపణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే



ఎమ్మెల్యే ను సన్మానిస్తున్ ఆలయ కమిటీ మెంబర్స్

నిర్మల్ జిల్లా తానూర్ ఏప్రిల్ 20 అమృత్ తెలంగాణ తానూర్, మండలంలోని తొండల గ్రామంలో మహదేవ్ మందిర విగ్రహ ప్రతిష్టాపన మరియు కలుశరోహణ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆ పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కీర్తనలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు ,తదితరులు ఉన్నారు.

# కుబీర్ గ్రామానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన సినీ నటుడు



పెండ్లి కార్యక్రమంలో పాల్గొన్న సినిమా నటుడు



రావణబ్రహ్మ వేషధారణలో బాపనపల్లి వెంకటస్వామి

నిర్మల్ జిల్లా కుబీర్ ఏప్రిల్ 20 అమృత్ తెలంగాణ కుబీర్లో శ్రీమతి శ్రీ సాప గోదావరి తుకారాంల ద్వితీయ పుత్రుడైన సాప అనిల్ వివాహం సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆహ్వానము మేరకు హైదరాబాదు నుండి ప్రముఖ రంగస్థల,టీవీ,సినీ నటుడు,మేకప్ ఆర్టిస్ట్, నంది,ఎన్టీఆర్,గరుడ,మరియు అశ్వం అవార్డుల గ్రహీత శ్రీ బాపనపల్లి వెంకటస్వామి కుబీర్ గ్రామానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి, నవ దంపతులకు శాలువాలతో సన్మానించి, రావణబ్రహ్మ ఏకపాత్రాభి నయంతో,వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వెండితెరపై నటించే నటుడు తమ గ్రామానికి రాగ పలువురు అభినందించారు.

# ఉద్యమ స్ఫూర్తితో కదలిరండి

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 21:అమృత్ తెలంగాణ: ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉద్యమ స్ఫూర్తితో కదలివచ్చి జయప్రదం చేయాలని మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. నస్పూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమనేత కేసీఆర్ గాంధేయ పద్ధతిలో పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించారని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారని కొనియాడారు. ప్రస్తుతం ప్రజలకు తమకు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను సమర్థవంతంగా నిర్వహిస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు విధానాలపై పోరాడుతున్నామన్నారు. రజతోత్సవ సభ సందర్భంగా చెన్నూర్, మంచిర్యాలలో వాల్‌రైటింగ్‌లను అధికారులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నదని, కేసులు పెట్టి బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. గోడలపై కేసీఆర్ పేరును తొలగించవచ్చునేమో కానీ.. ప్రజల గుండెల నుంచి ఆయనను విడదీయలేరన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే జిల్లా అభివృద్ధి

మంచిర్యాల జిల్లా ఏర్పాటు చేసి ప్రజల దశాబ్దాల కోరిక నెరవేర్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కోట్లాది రూపాయలతో రోడ్లు, బ్రిడ్జిలు, డ్రైనేజీలు, ఎత్తిపోతల పథకాలు.. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆదర్శంగా నిలిపామని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొత్తగా తెచ్చిన నిధులేవీ లేవన్నారు. జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన హామీల అమలులోనూ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టిపెట్టాల్సిన ఎమ్మెల్యేలు మంత్రి పదవి కోసం కొట్లాడుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే తమ కార్యకర్తలపై కేసులు పెడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కరెంట్, సాగునీటి కష్టాలను పట్టించుకోవడం లేదని, ధాన్యం కొనేనాథుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

40 వేల ఉద్యోగాలేవి వివేక్..!

ఎన్నికల సమయంలో చెన్నూర్ ప్ర జలకు అనేక హామీలిచ్చి గెలిచిన వివేక్.. వాటిని అమలు చేయడం లో విఫలమయ్యారని బాల్క సుమన్ ఆరోపించారు. అధికారంలోకి రాగానే 40 వేల ఉద్యోగాలు ఇస్తామన్నారని, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, మైనింగ్ కళాశాల, వంద పడకల దవాఖాన.. తదితర హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. తాను చెన్నూర్‌కు తీసుకువచ్చిన బస్సు డిపో, రెవెన్యూ డివిజన్‌పై ఇంత వరకు మాట్లాలేదన్నారు. కోట్లాది రూపాయలతో చెన్నూర్‌ను అభివృద్ధి చేస్తే.. కాంగ్రెస్ హయాంలో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని చెప్పారు.




తమ హయాంలో చెన్నూర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్, క్యాతన్‌పల్లిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే.. తామే కట్టినట్లు కాంగ్రెస్ ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు.

చెన్నూర్ నియోజకవర్గం నుంచి వెళ్లిపోతానని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, మళ్లీ ఇక్కడి నుంచే పోటీ చేసి గెలుస్తానన్నారు. జిల్లాలో గంజాయి గుప్పుమంటున్నదని, చెన్నూర్‌లో జోరుగా ఇసుక దందాకు తెరలేపారని, కోట్లాది రూపాయల సంపదను కాంగ్రెస్ నాయకులు జేబులో వేసుకుంటున్నారని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ పార్టీ నేతలకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని ఎత్తివేశారని, పత్తి కొనుగోళ్లు చేయాలని రైతులు రోడ్డెక్కే వరకూ కొనుగోళు చేయలేదన్నారు. తన తండ్రి హాస్పిటల్‌లో వెంటిలేటర్‌పై ఉండగా, రైతుల కోసం హైదరాబాద్ నుంచి వచ్చి కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించి, రూ. 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పదవుల కోసం పాకులాడకుండా సమస్యలపై దృష్టిపెట్టాలని ఆయన సూచించారు.

సభకు తరలిరావాలి..

రజతోత్సవ సభకు ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని బాల్క సుమన్ పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గం నుంచి 3 వేల చొప్పున మొత్తం 30 వేలకు పైగా రజతోత్సవ సభకు తరలిరానున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కళ్లలో బైర్లు కమ్మేలా రజతోత్సవ సభ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సభను విజయవంతంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, చెన్నూర్ నియోజకవర్గం బాధ్యుడు డాక్టర్ రాజారమేశ్, నస్పూర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేశ్, నాయకులు బడికెల సంపత్‌కుమార్, పెట్టం లక్ష్మణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహణ.

ప్రజల సమస్యలను తెలుసుకొని ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు.

జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, వచ్చిన ప్రజా సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల విభాగం నందు ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా నలుమూలల నుండి 12 మంది ఫిర్యాదులు రాగా వారి సమస్యలను ఓర్పుగా విన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్, వారి సమస్యలను పరిష్కరించాలని దిశగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి దేశానిర్దేశం చేశారు. ప్రజా ఫిర్యాదులను విభాగంలో పలు కుటుంబ కలహాల సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, రావడం వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా భూతగాధాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం న్యాయపరంగా నడుచుకోవాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారం అనంతరం రిపోర్టు దాఖలు చేయాలని సూచించారు.

# భూభారతి అమలు అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్..



కరేగాం గ్రామంలో నిర్వహించిన భూపతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్

నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్ 2 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని కరేగాం, గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా కలెక్టర్ పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి భూభారతి చట్టాన్ని చాలా రోజుల తర్వాత ఈరోజు రాష్ట్రంలో పలు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుల కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని ప్రజలకి అంకితం చేశారు ఇలాంటి భూభారతి చట్టాన్ని నిర్మల్ జిల్లా ముధోల్ మండల్ కార్యక్రం గ్రామంలో ఏర్పాటుచేసి భూభారతి చట్టం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని గతంలో ఉన్నటువంటి భూ సమస్యలు ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు ఇటీ కార్యక్రమంలో జెసి మరియు ఆర్డీవో మరియు స్పెషల్ ఆఫీసర్ మరియు ఎమ్మార్వో మార్కెట్ కమిటీ చైర్మన్ సింధు ఆనందరావు పటేల్ మరియు ఎంపీడీవో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు మరియు రైతులు డ్వాక్రా మహిళలు మరియు కారేగాం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా దాదాపు 140 మంది నిరుపేదలకు అన్నదానం




అనాధ పేదలకు అన్నదానం చేస్తున్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 20 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని దర్మోర గ్రామానికి చెందిన ఎండీ లాల్ మహమ్మద్, మనుమడు ఎండీ ఇజాన్ పటేల్ 2 వ పుట్టిన రోజు సందర్భంగా..వారి తండ్రి ఎండీ నవీద్, ఆర్థిక సహాయంతో ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు ఎం ఆంజనేయులు లోకేశ్వర్ మండలం మోహాల గ్రామ సరిహద్దులలో గల ఇటుక బట్టీలలో మరియు నర్సాపూర్ మండల్ చాక్ పెల్లి పరిసర ప్రాంతాలలో గల అత్యంత నిరుపేదలకు అదే విధంగా నిర్మల్ మండల్ చిట్యాల గ్రామ సరిహద్దులలో గల నిరుపేదలకు దాదాపు 140 మందికి అన్నదానం తో పాటు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగను పండ్లను వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కడుపునిండా అన్నం పెట్టిన ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న యం డి ఇజాన్ పటేల్ గారికి వారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఆశీర్వాదాలు అందివ్వడం జరిగింది

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు ప్రజావాణిలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ 21 :అమృత్ తెలంగాణ: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బీఐఎస్ కేర్ యాప్‌నకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ శాఖలు మార్కెట్‌లోని ఉత్పత్తులు బీఐఎస్ ప్రమాణాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఐఎస్ జిల్లా ప్రతినిధి రాళ్లబండి రాజన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమస్యల పరిషారానికి చర్యలు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 21: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరగా పరిషరించేందుకు చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# రజతోత్సవ సభకు ఉప్పెనలా కదిలిరావాలి

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

## నియోజకవర్గం నుంచి 50 వేల మంది హాజరుకావాలి

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 21.అమృత్ తెలంగాణ: ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పెనలా తరలిరావాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ టౌన్, హుస్నాబాద్, అక్కన్నపేట, చిగురుమామిడి, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమా వేశం హుజురాబాద్‌లోని సింగాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ నుంచి 50వేల మంది నాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. బైక్‌లు, ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు, బస్సులతో పాటు అందుబాటులో ఉన్న వాహనాల్లో ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కనీవినీ ఎరుగని రీతిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగనుందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగేసభకు అన్నివర్గాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విధంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని ఆయన సూచించారు. రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు చైతన్యమైన హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి జనసైన్యం దండులా కదిలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగుతుండగానే సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు ఫోన్ చేయడంతో వెంటనే ఆసందేశాన్ని స్పీకర్ ఆన్‌చేసి వినిపించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జైపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల విజయ్‌కుమార్, నాయకులు నర్సింహారెడ్డి,యాదగిరిరెడ్డి,ఉపాధ్యక్షులు కిషన్‌గౌడ్, విష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పడమటి రమేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి, మహేశ్‌బాబు, మఠం సిద్ధన్న, లోకేశ్, కనకారెడ్డి, ఎర్రోళ్ల పోచయ్య పాల్గొన్నారు.

**కూలిపని చేసిన బీఆర్ఎస్ నాయకులు**

సిద్ధిపేట, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు మేము సైతం అంటూ సిద్దిపేట జిల్లా గట్లమల్యాల బీఆర్ఎస్ నాయకులు కూలిపని చేశారు. ఆదివారం గ్రామానికి చెందిన రైతులు బుద్ధి తిరుపతి, పుట్ట మధుకర్ పొలంలో వ్యవసాయ పనుల్లో వారు పాల్గొన్నారు.

ఇందుకు రైతులు బీఆర్ఎస్ నాయకులకు కూలిగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేణుకావేణుగోపాల్, బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్రబాబు, నాయకులు వీర్యానాయక్, ప్రకాశ్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి, భిక్షపతి, పరశురాములు, రాజు, కోటయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి**

**అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

పుల్కల్, ఏప్రిల్ 20: సింగూరు ప్రాజెక్టు ద్వారా నీరందక పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభవాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్నా రైతుబంధుకు దిక్కేలేదని, ఆరు గ్యారెంటీల ఊసేలేదన్నారు. మంత్రులు పాలన గాలికివదిలేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చి నా బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ ఖాయమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గులాబీపార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు కార్యకర్తలు ఎండగట్టాలన్నారు.

**కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం**

చిన్నకోడూర్, ఏప్రిల్ 20: రంగనాయకసాగర్ రిజర్వాయర్ నిర్మించిన కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు చరిత్రలో నిలిచిపోతాయని మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కొండెంగలకుంట గ్రామ శివారులోని కుమ్మరికుంట, చెక్‌డ్యామ్ నిండడంతో మాజీ సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండల్లో చెక్‌డ్యామ్ మత్తడిపారడం సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పేరోజులు దగ్గర పడ్డాయన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సొంత నిధులతో కాల్వ పనులు పూర్తి చేయించినట్లు గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నదని మండిపడ్డారు. ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సహకారంతో మాచాపూర్ నుంచి ఎల్లాయపల్లి,కొత్తపల్లి, అల్లిపూర్ గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, భూ సమస్యలను ఇరిగేషన్ అధికారులు పరిషరించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఎటు చూసినా పచ్చని పం ట పొలాలు కనిపిస్తున్నాయన్నారు. రంగనాయకసాగర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసినందుకు కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమారెడ్డి, మాజీ సర్పంచ్ మొండయ్య, నాయకులు రాజు, దేవయ్య, హనుమయ్య పాల్గొన్నారు.

# వేతన.. వేదన



ఏప్రిల్ 21 :అమృత్ తెలంగాణ: ఉపాధి హామీ క్షేత్రసహాయకుల విషయంలో ఏరుదాటినంక తెప్ప తగలేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వారి నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టిన నాటి కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా వాటి అమలుపై దృష్టి పెట్టకపోగా, కనీసం తమకు నెలనెలా జీతాలు సైతం బ్యాంకు ఖాతాల్లో జమచేయకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని వారు వాపోతున్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగారు. అయినా, అధికారులు స్పందించకపోవడంతో ప్రధాన ద్వారం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. జిల్లా వ్యాప్తంగా 215 నుంచి 220 మంది క్షేత్ర సహాయకులు వివిధ గ్రామాల్లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి రూ.7,500 నుంచి మొదలు రూ.12,400 వరకు ప్రతి నెలా వేతనాలు అందజేస్తున్నారు. అయితే, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు వేతనాలు విడుదల చేయలేదు. వచ్చే నెలలో వస్తాయంటూ ఏనెలకానెల అధికారులు మభ్యపెడుతున్నారని, అప్పోసప్పో చేసి కుటుంబాలను పోషించుకుంటుండగా ఈనెల అయినా వేతనాలు అందజేయాలని అధికారులను కోరితే ఉలుకూ, పలుకూ లేకపోవడంతో కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగినట్లు ఫీల్డ్ అసిస్టెంట్స్ అండ్ అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ అనంతరం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సకాలంలో ప్రభుత్వం స్పందించకపోతే తమ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు కలెక్టరేట్ ప్రధానద్వారం ఎదుట బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో సంఘం ప్రతినిధులు ఎండీ.ఖలీషా, రవి, అంజిబాబు, హనుమాండ్ల యాదగిరి, సుజాత, వాణి, రమతో పాటు 50 మందికి పైగా క్షేత్రసహాయకులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**కాంగ్రెస్‌ను నమ్మితే మా ఆశలు పుచ్చి బుర్రలయ్యాయి**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లేస్తే, మా ఆశలన్నీ పుచ్చిన బుర్రలైపోయాయి. మాకు పేస్కేల్ వర్తింపజేస్తామని, కన్సాల్డేటెడ్ పే కింద నెలకు రూ.25వేల వేతనమిస్తామిస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడంతో మేమంతా ఏకపక్షంగా ఆపార్టీకి మద్దతు తెలిపాం. మా కుటుంబాలతో పాటు, బంధువులు, మిత్రుల ఓట్లు కూడా వేయించాం. ఎన్నికలైపోయి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆపార్టీ నాయకులతో పాటు అధికార పదవులు అనుభవిస్తున్న ప్రజాప్రతినిధులు కూడా మమ్ములను పట్టించుకోవడం లేదు. వారి ఇళ్ల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయాం.

కనీసం మా వేతనాలు కూడా సక్రమంగా విడుదల చేయకపోవడంతో, మా పిల్లల చదువుల ఫీజులు కూడా చెల్లించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాం.–ఎండి.ఖలీషా, ఫీల్డ్ అసిస్టెంటు, కొత్తగట్టు

**ఈ ప్రభుత్వం మమ్మల్ని మోసం చేసింది**

మమ్మల్ని గెలిపించున్రి.. మీకు పేస్కేల్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉపాధి పనుల వద్దకొచ్చి వేడుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక మమ్ములను మోసం చేసింది. అసలు పేస్కేల్, క్రమబద్ధీకరణ కాదు.. కనీసం మా వేతనాలు కూడా సక్రమంగా అందజేస్తలేదు. రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబాలకు చెందిన మేమంతా కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓట్లేసినం. ఇప్పుడు అందుకు తగ్గ ఫలితం అనుభవిస్తున్నం.

# క్లోజ్ క్లీవేజ్ షో తో రెచ్చగొడుతున్న లేడీ 'లైగర్'



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొంది గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన లైగర్ సినిమా తో బాలీవుడ్ హాట్ బ్యూటీ అనన్య పాండే తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన విషయం తెల్సిందే. ఆ సినిమా నిరాశ పర్చడంతో అనన్య పాండే యొక్క ఆశలు అడియాశలు అయ్యాయి.మెల్ల మెల్లగా బాలీవుడ్ లో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న అనన్య పాండే సోషల్ మీడియాలో కావాల్సినంత అందాల విందు చేస్తూ అందరిని అలరిస్తోంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి స్కిన్ టోన్ ఈ అమ్మడి సొంతం. అందుకే ఎంతగా స్కిన్ షో చేసినా కూడా అందంగానే ఈ అమ్మడు కనిపిస్తూ ఉంటుంది. సాధారణంగా ముద్దుగుమ్మలు అందాల ప్రదర్శణ శృతి మించి చేస్తే కాస్త ఎబ్బెట్టుగా ఉంటుంది. వల్గర్ గా ఉంది అంటూ కామెంట్స్ వస్తాయి. కానీ అనన్య పాండే విషయంలో మాత్రం అలా ఎప్పుడు జరగలేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. అనన్య పాండే యొక్క అందాల ఆరబోతను అభిమానులు ఎప్పుడు కూడా ఆస్వాదిస్తూనే ఉంటారు. తాజాగా ఈ అమ్మడు క్లోజప్ లో క్లీ వేజ్ షో చేసింది. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో చేసిన అనన్య పాండే యొక్క అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఈ అమ్మడి యొక్క క్లోజప్ క్లీ వేజ్ షోను మీరు ఒక లుక్కేయండి.

# నాని సినిమాల్లో 'హిట్ 3' సరికొత్త రికార్డ్!




మే 1న భారీ స్థాయిలో రిలీజ్‌కాబోతోంది. ఇటీవలే అడ్వాన్స్ బుకింగ్స్‌ని ఓపెన్ చేశారు. ఇప్పటికే యుఎస్‌లో బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ – హిట్: ది థర్డ్ కేస్ .శైలేష్ కొలను రాఫిల్మ్‌గా హైవోల్టేజ్ యాక్షన్ కంటెంట్‌తో నాని సినిమాల్లోనే నెవర్ బిఫోర్ బ్లడ్ షేడ్‌తో తెరకెక్కించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్‌లతో సంచలనం సృష్టిస్తోంది. నాని నెవర్ బిఫోర్ అవతార్‌లో నటించిన ఈ మూవీపై వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టే సినిమా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మే 1న భారీ స్థాయిలో రిలీజ్‌కాబోతోంది. ఇటీవలే అడ్వాన్స్ బుకింగ్స్‌ని ఓపెన్ చేశారు. ఇప్పటికే యుఎస్‌లో బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. ఆడియన్స్, నాని ఫ్యాన్స్ టికెట్ బుకింగ్స్ విషయం పోటీపడుతుండటంతో అడ్వాన్స్ ప్రస్తుతం నెట్టింట ట్రెండ్ అవుతోంది. అడ్వాన్స్ టికెట్ సేల్స్ 75కె దాటడం నాని సినిమాల్లో సరికొత్త రికార్డుగా చెబుతున్నారు. సినిమా రిలీజ్‌కు పది రోజుల ముందు అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించడంతో – హిట్ 3 సరికొత్త రికార్డ్‌ని క్రియేట్ చేయడం విశేషం బుకింగ్స్ ప్రారంభించిన పది రోజుల ముందే నాని సినిమా ఈ ఫీట్‌ని సొంతం చేసుకోవడంతో హిట్ 3 ఓపెనింగ్స్ భారీగా ఉండే అవకాశ ఉందని ట్రేడ్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. అంతే కాకుండా నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా అడ్వాన్స్ బుకింగ్స్‌లో 75కె మార్కుని రీచ్ అయినా సినిమాగా హిట్ 3 టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఇదే తరహాలో ఫాస్టెస్ట్ 1 మిలియన్ డాలర్ పప్రీ సెల్స్ రికార్డుని హిట్ 3– సాధించడం ఖాయం అని ఫిల్మ్ వర్గాలు అంటున్నాయి. ఇదే ప్రత్యక్ష సాక్ష్యం ఇదే నిజమైతే ఓవర్సీస్‌లో నాని కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్‌ని ఈ సినిమాతో రాబట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దసరా తో టైర్ టు హీరోల్లో బిగ్గెస్ట్ స్టార్‌గా నిలిచిన నాని హిట్ 3 తో మరో రికార్డుని సాధించడం ఇక నల్లెరు మీద నడకే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ మూవీని ఓవర్సీస్ రైట్స్‌ని భారీ మొత్తానికి అమ్మేశారు. బ్రేక్ ఈవెన్‌ని సాధించాలంటే 2 మిలియన్ డాలర్‌ని సాధించాలి. హిట్ 3పై ఉన్న క్రేజ్ ప్రకారం నానికిది చాలా ఈజీగా కనిపిస్తోంది. మే 1న భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న ఈ సినిమా నాని కెరీర్‌లో తిరుగులేని రికార్డుల్ని క్రియేట్ చేయడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# 'రామాయణ' కోసం సెంటిమెంట్ ఫాలోఅవుతున్న యష్

చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారు. చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారు. ఈ విషయంలో అన్నగారు ఎన్టీఆర్ చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నటించిన పౌరాణిక సినిమాల సమయంలో పాత్రని బట్టి నియమనిబంధనలు పాటించడం ఆనవాయితీగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సెంటిమెంట్‌ని కొంత మంది పాటిస్తున్నా కొంత మంది మాత్రం పాటించిన దాఖలాలు మనం ఎక్కడా చూడలేదు. అయితే తొలి సారి రావణుడి పాత్ర కోసం కన్నడ స్టార్ యష్ ఆనాటి సెంటిమెంట్‌ని పాటిస్తుండటం విశేషం. కేజీఎఫ్ సిరీస్ సినిమాలతో దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్న క్రేజీ స్టార్ యష్. ఈ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ వైపు యావత్ భారతం ఆశ్చంతో చూసేలా చేసిన యష్ మరోసారి అదే ప్రయత్నం చేస్తున్నారు. కేజీఎఫ్ చాప్టర్ 2 తరువాత యష్ ఏ సినిమాతో ప్రేక్షకుల ముందెఉకు రాబోతున్నాడు? మళ్లీ కేజీఎఫ్ చాప్టర్ 3 తోనే ప్రేక్షకుల్ని పలకరిస్తాడా? అనే చర్చ జరిగింది. అయితే ఫైనల్‌గా లేడీ డైరెక్టర్‌తో టాక్సిక్ మూవీకి శ్రీకారం చుట్టిన యష్ అదే జోష్‌తో మరో మహత్తర సినిమాకు పూనుకున్నారు. ఇదే ప్రత్యక్ష సాక్ష్యం అదే ఇప్పటి వరకు ఎన్నో సార్లు ఎంతో మంది ప్రముఖ నటీనటులు నటించిన కథని నేటీ సాంకేతికతను జోడించి హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో తెరపైకి తీసుకొస్తున్నారు.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



మీనాక్షిచౌదరీ హాట్ ఇన్ బ్యాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com